TGTEL/25/A0827

# ప్రజా దివాన్

తెలుగు దినపత్రిక

## విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా.. ? బాధ్యతాయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా ... ? అయితే రండి ... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9440060406

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టర్‌లు కావలెను...

సంపుటి : 1 సంచిక :126 prajadivvs57@gmail. com గురువారం 5, మార్చి 2026 ఎడిటర్: ఎస్ ఎన్ డి మౌనిక రవికుమార్ పేజీలు : 4 వెల : 3/-



# ఐదో రోజూ పరస్పర దాడులు

ఇజ్రాయిల్ దాడులకు దీటుగా ఇరాన్ బాంబులు

- టెహ్రాన్ ప్రార్థనా మందిరంలో ఖమేనీ భౌతిక కాయం
- మూడ్రోజుల పాటు ప్రజల సందర్శనకు అనుమతి

ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త కూటమి మధ్య యుద్ధం ఐదోరోజైన బుధవారం మరింత తీవ్రమైంది. దీంతో మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు అంతకంతకూ పెరుగుతున్నాయి. ఇరాన్ క్షిపణి లాంచర్లు, ఆయుధ ఫ్యాక్టరీలను టార్గెట్ చేస్తూ ఇజ్రాయెల్ దాడులు జరుపుతోంది. ఇరాన్‌లోని ఉర్మియా, కెర్మాన్‌షా నగరాలకు కూడా దాడులను విస్తరించింది. తూర్పు టెహ్రాన్‌లో భారీ పేలుడు శబ్దాలు వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో ఇజ్రాయెల్‌తో సహా గల్ఫ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై డజన్ల కొద్దీ బాలిస్టిక్ క్షిపణులు, డ్రోన్లతో ఇరాక్ దాడులు కొనసాగిస్తోంది.




# హోం మంత్రి అమిత్ షాతో సీఎం రేవంత్ భేటీ




- ఇటీవల నక్సల్స్ లొంగుబాటు తదితర విషయాల ప్రస్తావన
- సీఎంను, డీజీపీ బృందాన్ని అభినందించిన అమిత్ షా

2

తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో భాగంగా బుధవారం రాత్రి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో భేటీ అయ్యారు. అమిత్ షా నివాసంలో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్రంలోని అంతర్గత భద్రత, ముఖ్యంగా నక్సల్స్ నిర్మూలనలో సాధించిన విజయాలపై కీలక చర్చలు జరిగాయి. ఈ భేటీలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి, ఎస్ఐబీ ఐజీ సుమతి, ఇంటెలిజెన్స్ అదనపు డైరెక్టర్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణలో నక్సలిజం దాదాపు కనుమరుగైందని, రాష్ట్ర పోలీసుల సమర్థత వల్ల ఇది సాధ్యమైందని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు. ఈ భేటీతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య భద్రతా పరమైన సమన్వయం మరింత బలపడింది.



# తెరపైకి వారసుడు

- ఇరాన్ నూతన సుప్రీం లీడర్‌గా ముజ్తబా ఖమేనీ?
- ఐఆర్‌జీసీ మద్దతుతో పగ్గాలు చేపట్టిన ఖమేనీ రెండో పుత్రుడు

4

# మోడీ పర్యటనలకు దాడులకు లింకేంటి



- యుద్ధం అన్నది మా ప్రణాళికలో భాగం
- విమర్శలకు దీటుగా స్పందించిన ఇజ్రాయిల్



# 99 రోజులు

## 'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక'

- కార్యక్రమం విజయవంతానికి సీఎస్ రామకృష్ణారావు ఆదేశం
- నేటి నుంచి సన్నాహక సమావేశాలు

2

ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈ నెల 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న 'ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

# యంగ్ ఇండియా స్కూల్స్ టెండర్లలో అవినీతి

- త్వరలోనే వివరాలు బయటపెడతాం
- జర్నలిస్టుల హెల్త్ స్కీమ్‌ను పక్కన పెట్టారు
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు



# మహిళా లోకానికి 'ఆరోగ్య' కానుక

అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున భారీ స్క్రీనింగ్ ప్రారంభం

- 46 లక్షల మందికి ఉచిత పరీక్షలు!
- టీ డయాగ్నస్టిక్స్ ద్వారా 30 రకాల టెస్టులు
- 4 దశల్లో ఆరోగ్యశాఖ కార్యక్రమాలు
- మంత్రి దామోదర్ రాజనర్సింహ

2





# సింగూర్ భద్రతపై రాజీ పడం

- త్వరలోనే స్వయంగా డ్యామ్‌ను సందర్శిస్తా
- ప్రాజెక్టుల భూసేకరణకు 5000 కోట్లు
- జూన్ 2 నాటికి భూసేకరణ పూర్తి
- పాలెం ప్రాజెక్ట్ సమస్యలను పరిష్కరిస్తా
- ప్రాజెక్ట్ పరిస్థితిని క్షేత్రస్థాయిలో సమీక్షించండి
- అధికారులకు మంత్రి ఉత్తమ్ కుమార్ ఆదేశాలు
- ప్రాజెక్టులపై మంత్రులు, అధికారులతో సమీక్ష

హైదరాబాద్ మహానగరానికి ప్రాణాధారమైన సింగూర్ డ్యామ్ భద్రతకు ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం సచివాలయంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, దామోదర రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామిలతో కలిసి ఆయన నీటిపారుదల శాఖ ఇంజనీర్లతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, జంటనగరాలకు తాగునీటిని అందిస్తూనే పరిసర ప్రాంతాలకు సాగునీరు అందిస్తున్న సింగూర్ ప్రాజెక్టు పరిరక్షణ, పునరుద్ధరణ విషయంలో ఎటువంటి రాజీ ఉండబోదని తేల్చి చెప్పారు. జాతీయ ఆనకట్ట భద్రతా సంస్థతో పాటు రాష్ట్ర

మిగతా 2 లో

# కేంద్ర జాబితాలో లేని 40 బీసీ కులాలు

- జనగణనలో వారిని కూడా చేర్చేలా చూడాలి
- సీఎస్‌ను కోరిన తెలంగాణ బీసీ కమిషన్



2



# కేంద్ర జాబితాలో లేని 40 బీసీ కులాలు

## జనగణనలో వారిని కూడా చేర్చేలా చూడాలి

## సీఎస్‌ను కోరిన తెలంగాణ బీసీ కమిషన్


తెలంగాణ రాష్ట్రంలో జనగణన కార్యక్రమంలో భాగంగా మే 11 నుంచి జూన్ 9 వరకు గృహాల నమోదు జరగనుంది. ఆ తర్వాత జనాభా గణన 2027 ఫిబ్రవరి 9 నుండి ఫిబ్రవరి 28, వరకు జరగనుంది. జనగణనలో కేంద్ర ప్రభుత్వ ఓబీసీ లిస్టులో ఉన్న తెలంగాణలోని 90 కులాల ప్రజలను మాత్రమే ఓబీసీలుగా గణనలోకి తీసుకోవడం జరుగుతోంది. తద్వారా తెలంగాణలో ఉన్న బీసీ కులాల సంఖ్యను తక్కువగా చూపెట్టే ప్రమాదం ఉంది. తెలంగాణ రాష్ట్రంలో 130 కులాలను వెనుకబడిన తరగతుల కులాలుగా గుర్తించడం జరిగింది. కాని కేంద్ర ప్రభుత్వం ఓబీసీ లిస్ట్‌లో కేవలం 90 కులాలను మాత్రమే చేర్చి 40 కులాలను చేర్చడం జరగలేదు. తద్వారా తెలంగాణలో బీసీల సంఖ్య తక్కువగా నమోదు అయ్యే అవకాశం ఉంది. బీసీ లిస్ట్‌లో లేని 40 కులాలను కూడా ఓబీసీ లిస్ట్‌లో చేర్చాలని గతంలో రాష్ట్ర ప్రభుత్వం, బీసీ కమిషన్ తరపున కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. కాని ఇప్పటివరకు దానిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. కేంద్ర ప్రభుత్వం ఈ 40 కులాలను ఓబీసీ లిస్ట్‌లో చేర్చిన తర్వాతనే తెలంగాణ రాష్ట్రంలో జనగణనను ప్రారంభించాలి. విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దష్టికి తీసుకొచ్చి తెలంగాణ రాష్టానికి చెందిన 40 బీసీ కులాలను కేంద్ర ఓబీసీ లిస్ట్‌లో చేర్చేవిధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకి ఒక లేఖ ద్వారా విజ్ఞప్తి చేయడం జరిగిందని బిసి కమిషన్ తెలిపింది.

# భార్య కాపురానికి రాకపోవడంతో ఆవేదన

## పురుగుల మందు తాగా భర్త ఆత్మహత్య

కమాన్ పూర్ మండలం పేరపల్లి గ్రామానికి చెందిన చెప్యాల దేవేందర్ (38) అనే యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పెద్దపల్లి మంథని ప్రధాన రహదారిలో గల గుండారం గ్రామ శివారులోని పత్తి చేనులో ఈ దారుణానికి పాల్పడ్డాడు. పోలీసులు, కుటుంబ, సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. సింగరేణి సంస్థ ఆర్జీ– 3 పరిధిలోని సెంటినరిరాలనీ నర్సరీలో ఔట్ సోర్సింగ్ విభాగంలో పనిచేస్తు కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. మంగళవారం రాత్రి దేవేందర్ పేరపల్లిలోని తన ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురై గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలోనే గుండారం శివారులోని ఓ పత్తి చేనులో దేవేందర్ మృతదేహం కనిపించింది. దేవేందర్ గత 15 ఏళ్ల క్రితం పేరపల్లి గ్రామానికి చెందిన మల్లేశ్వరి అనే యువతిని ప్రేమించి వివాహం చేసుకున్నాడు. వీరికి కుమారుడు ఆశీష్, కుమార్తె కీర్తన ఉన్నారు. భార్య, భర్త మధ్య రెండేళ్లుగా విభేదాలు జరుగుతున్నాయి . ఏడాదిగా ఇద్దరి పిల్లలతో కలిసి తన తల్లిగారింటికి మల్లేశ్వరి వెళ్లిపోయింది. అప్పటి నుండి దేవేందర్ మానసికంగా కుంగిపోయి మద్యానికి బానిసై మంగళవారం ఈ అఘాత్యానికి పాల్పడ్డాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# మాదిగలకు రాజ్యసభ సీటు ఇవ్వండి



## రాహుల్‌కు మందకృష్ణమాదిగ లేఖ

రాజ్యసభ ఎన్నికల్లో మాదిగలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఏఐసీసీ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీకి ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ బహిరంగ లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. తెలంగాణలో భర్తీకాబోతున్న రెండు రాజ్యసభ స్థానాల్లో ఓ స్థానం మాదిగలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. గత పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎస్సీ స్థానాలైన పెద్దపల్లి, వరంగల్, నాగర్ కర్నూల్ స్థానాల్లో కూడా మాదిగలకు ఎందుకు అవకాశం ఇవ్వలేదని ప్రశ్నించారు. తెలంగాణ నుంచి పార్లమెంట్‌లో మాదిగలకు ప్రాతినిధ్యం లేదని చెప్పుకొచ్చారు. ఇప్పుడు రాజ్యసభ స్థానాల్లో ఓ స్థానమైనా మాదిగలకు అవకాశం కల్పించాలని మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు.

# హిందూ పండగలంటే చిన్న చూపెందుకు

## సిఎం రేవంత్‌ను ప్రశ్నించిన రాజాసింగ్



హిందూ పండుగలు, ముస్లింల పండుగల మధ్య తెలంగాణ ప్రభుత్వం తేడాలు ఎందుకు చూపిస్తోందని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రశ్నించారు. అలాగే హిందూ పండగలపై చిన్నచూపెందుకని అన్నారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ముస్లింలకు ఇఫ్తార్ ఇచ్చినట్లుగానే హిందువుల కోసం ప్రత్యేక వేడుకలు చేసేలా కాంగ్రెస్ సర్కార్ ప్రకటన చేసేలా చూడాలని కోరారు. రంజాన్ కోసం ఇఫ్తార్ మాదిరిగా హిందువుల కోసం నవరాత్రి వేడుకలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. ముస్లింల ఓట్ల కోసం ఇఫ్తార్ వేడుకలను చేసే నేతలకు హిందువుల ఓట్లు అవసరం లేదా అని ప్రశ్నించారు. ముస్లింల ఓట్ల గురించి టోపీ పెట్టుకొనే రాజకీయ పార్టీలకు హిందువులు బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే రాజాసింగ్ సూచించారు.

# సింగూర్ భద్రతపై రాజీ పడం

మొదటి పేజీ తరువాయి

అధికారుల నుంచి వచ్చిన హెచ్చరికల నేపథ్యంలో, ప్రమాదాలను నివారించేందుకు తక్షణ సాంకేతిక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా సింగూర్ ప్రాజెక్టు ఎంబాంక్మెంట్‌లో చీలికలు, స్లోప్ ఎరోషన్, ప్లంజ్ పూల్ సమస్యలను గుర్తించినట్లు వెల్లడించిన మంత్రి, బండ్ దిగువన దాగి ఉన్న నష్టాలను గుర్తించేందుకు సోనార్ పరీక్షలు, అండర్‌వాటర్ సర్వేలు నిర్వహించి రెండు మూడు రోజుల్లో నివేదిక సమర్పించాలని సూచించారు. డ్యామ్ భద్రత విషయంలో పూర్తి బలోపేతం జరిగే వరకు అధిక ప్రమాదం కలిగించే ఆపరేషన్లను నిలిపివేయాలని అధికారులను ఆదేశిస్తూ, తానే స్వయంగా త్వరలోనే ఆనకట్టను సందర్శిస్తానని ప్రకటించారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న వివిధ ప్రాజెక్టుల భూసేకరణ కోసం ప్రభుత్వం రూ. 5,000 కోట్ల నిధులను విడుదల చేయనుందని, ఈ ప్రక్రియను జూన్ 2వ తేదీలోగా పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. పాలెంవాగు ప్రాజెక్టులోని గేట్లు, రెగ్యులేటర్ సమస్యలను క్షేత్రస్థాయిలో పర్యటించి



అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించిన మంత్రి, ఆందోల్ నియోజకవర్గంలో 40 వేల ఎకరాలకు సాగునీరు అందించే పెద్దారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు ఉగాదిలోగా శంకుస్థాపన చేయాలని నిర్ణయించారు. సింగూర్ కాలువ లైనింగ్ పనులను జూన్ 26 లోగా పూర్తి చేయాలని, పంటల విరామం రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. నేషనల్ డ్యామ్ సెక్యూరిటీ సంస్థ నిబంధనల మేరకు సింగూర్ రక్షణకు టెక్నికల్ కమిటీని నియమించాలని, ఆందోల్ పరిధిలోని చెరువుల పునరుద్ధరణ పనులను ఈ సీజన్లోనే పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని మంత్రులు అధికారులను ఆదేశించారు.

# హోంమంత్రి అమిత్ షాతో సీఎం రేవంత్ భేటీ

- ఇటీవల నక్సల్స్ లొంగుబాటు తదితర విషయాల ప్రస్తావన
- సీఎంను, డీజీపీ బృందాన్ని అభినందించిన అమిత్ షా



**న్యూఢిల్లీ:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి న్యూఢిల్లీ పర్యటన బిజీ బిజీగా సాగుతోంది. బుధవారం రాత్రి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. అందుకోసం అమిత్ షా నివాసానికి ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి చేరుకున్నారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలు చర్చించినట్లు తెలుస్తోంది. సీఎం వెంట తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి, ఎస్ఐబీ ఐజీ సుమతి, ఇంటెలిజెన్స్ అదనపు డైరెక్టర్ విజయ్ కుమార్ ఉన్నారు. ఇటీవల పలువురు మావోయిస్టు అగ్రనేతలు దేవ్ జీ అలియాస్ తిప్పిరి తిరుపతి, మల్లా రాజిరెడ్డి, నూనె నర్సింహారెడ్డి తదితరులు తెలంగాణ ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. ఈ విషయాన్ని సిఎం రేవంత్, డిజిపిలు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు వివరించినట్లు తెలుస్తోంది. తెలంగాణకు సంబంధించి నక్సల్స్ నిర్మూలన జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అమిత్ షా సిఎం రేవంత్‌ను, డిజిపి బృందాన్ని అభినందించారు. దేశంలో మావోయిస్టులు నిర్మూలించేందుకు కేంద్రం నిర్దేశిరచుకున్న లక్ష్యం ఆపరేషన్ కగార్ మరికొద్ది రోజుల్లో ముగియనుంది. అలాంటి వేళ.. మార్చి మొదటి వారంలో అగ్రనేతలంతా ఒకేసారి తెలంగాణ ప్రభుత్వం ఎదుట లొంగిపోవడం దేశవ్యాప్తంగా చర్చ జరిగింది. అలాగే మావోయిస్ట్ పార్టీ కార్యదర్శి గణపతి అలియాస్ ముప్పాళ్ల లక్ష్మణ రావు నేపాల్‌లో ఉన్నారంటూ వార్త కథనాలు వెలువడ్డాయి. ఆయన ప్రస్తుతం వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్నారని సదరు కథనాల్లో స్పష్టం చేశారు. ఆయన్ని స్వదేశం తీసుకొచ్చేందుకు తెలంగాణ పోలీసులు ఇప్పటికే రంగంలోకి దిగారాంటూ ప్రచారం సాగుతోంది. ఇంకోవైపు దశాబ్దాలుగా అజ్ఞాతంలో ఉన్న గణపతి లొంగిపోవాలంటూ ఆయన సోదరుడు ఇప్పటికే మీడియా ద్వారా కోరిన విషయం విదితమే. ఈ మావోయిస్ట్ అగ్రనేతలు ఆసిఫాబాద్ అడవుల్లో పోలీసులు ఎదుట లొంగిపోయారు. వీరి లొంగుబాటులో తెలంగాణ పోలీసులు అత్యంత కీలకంగా వ్యవహరించారనే ప్రచారం సాగుతోంది. అలాంటి వేళ.. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో డీజీపీతోపాటు సుమతి, విజయ్ కుమార్‌లను అమిత్ షా స్వయంగా అభినందించారని తెలుస్తోంది.

# 99 రోజుల పాటు ప్రజా పాలన..ప్రగతి ప్రణాళిక

## కార్యక్రమం విజయవంతంపై సీఎస్ టెలీ కాన్ఫరెన్స్

మార్చి 6 నుంచి ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సమన్వయంతో కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావుజిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో బుధవారం సాయంత్రం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా, మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీదేవి, ప్రణాళిక శాఖ ప్రత్యేక కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ తదితరులు ఈ టెలీ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. సీఎస్ మాట్లాడుతూ సీఎం ఆదేశాల మేరకు మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజులు ప్రజాపాలన..ప్రగతి ప్రణాళిక అయిదు దశల్లో కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టే ఈ కార్యక్రమ నిర్వహణపై ఉమ్మడి జిల్లా కేంద్రంలో జిల్లా ఇన్చార్జి మంత్రితో సన్నాహక సమావేశం ఏర్పాటు చేసి, ఈ సమావేశానికి జిల్లాలోని ప్రముఖ ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని తెలిపారు. ఈనెల 12 వ తేదీన ఆయా జిల్లాల్లో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్లు, మేయర్లు, వార్డు కౌన్సిలర్లు, కార్పొరేటర్లు , సర్పంచులకు అవగాహనా సదస్సులు నిర్వహించాలని అన్నారు. ఇందుకుగాను పంచాయితీ రాజ్, మున్సిపల్ శాఖలు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తాయని అన్నారు. ఈ 99 రోజుల ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమం గ్రామ, మండల, నియోజక వర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిర్వహించడం జరుగుతుందని మరోసారి తెలిపారు. దీనికి సంబంధించి ఎప్పటికప్పుడు తగు మార్గ దర్శకాలను జారీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

# మహిళా లోకానికి 'ఆరోగ్య' కానుక

- అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున భారీ స్క్రీనింగ్ ప్రారంభం
- 46 లక్షల మందికి ఉచిత పరీక్షలు!
- టీ డయాగ్నస్టిక్స్ ద్వారా 30 రకాల టెస్టులు
- 4 దశల్లో ఆరోగ్యశాఖ కార్యక్రమాలు
- మంత్రి దామోదర్ రాజనర్సింహ

రాష్ట్రవ్యాప్తంగా స్వయం సహాక సంఘాల మహిళల హెల్త్ ప్రొఫైల్ రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కార్యక్రమాన్ని ఈ నెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు ప్రారంభించాలని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులకు సూచించారు. ప్రజాపాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆరోగ్యశాఖ నిర్వహించాల్సిన కార్యక్రమాలపై సెక్రటేరియట్‌లో మంత్రి దామోదర్ రాజనర్సింహ బుధవారం సమీక్ష చేశారు. ఈ సమావేశంలో ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ సంగీత సత్యనారాయణ, ఆరోగ్యశ్రీ సీఈవో ఉదయ్ కుమార్, డ్రగ్ కంట్రోల్ అథారిటీ డైరెక్టర్ జనరల్ షానవాజ్ ఖాసీం, డీఎంఈ నరేంద్ర కుమార్, టీవీవీపీ కమిషనర్ అజయ్‌కుమార్, డీహెచ్ రవిందర్ నాయక్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ నెల 6 నుంచి జూన్ 12 వరకూ 99 రోజులపాటు చేపట్టనున్న కార్యక్రమాలపై ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులకు మంత్రి దిశానిర్దేశర చేశారు. హాస్పిటళ్లలో రోజువారీ వైద్య సేవలకు ఆటంకం కలగకుండా 99 డేస్ యాక్షన్ ఎ÷–లాన్ ఉండాలని సూచించారు. అధికారులు రూపొందించిన ప్రణాళికను స్వల్ప మార్పులతో మంత్రి ఆమోదించారు. మొత్తం 4 దశల్లో కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. తొలి దశలో మార్చి 6 నుంచి 31వ తేదీ వరకు 26 రోజుల పాటు మాతా శిశు సంరక్షణ, కౌమార దశ బాలికలు, వృద్ధుల ఆరోగ్య సేవలపై దృష్టి కేంద్రీకరించనున్నారు. హాస్పిటళ్లలో పారిశుధ్య నిర్వహణ, పెండింగ్ ్గ÷ళ్లె పరిష్కారం, ఆస్తుల వెరిఫికేషన్ వంటి పరిపాలనా పరమైన అంశాలను చక్కదిద్దడంతో పాటు.. క్షేత్రస్థాయిలో రక్తహీనత నివారణ, పాఠశాలలు, అంగన్‌వాడీల్లో పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సెల్ఫ్ హెల్ఫ్ గ్రూపు మహిళల హెల్త్ ప్రొ÷ల్ తయారీ ప్రోగ్రామ్‌ను ప్రారంభిస్తారు. తెలంగాణ డయాగ్నస్టిక్స్ సహకారంతో ఒక్కో మహిళకు మొత్తం 30 రకాల పరీక్షలు చేయనున్నారు. మార్చి 8 నుంచి మూడు దశల్లో సుమారు 46 లక్షల మంది మహిళలకు పరీక్షలు చేయనున్నారు. తొలి దశలో ప్రతి జిల్లా నుంచి 5 మండలాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, రెండో దశలో మరో 10 మండలాల్లో, చివరి దశలో మిగిలిన అన్ని మండలాల్లో స్క్రీనింగ్ చేపట్టనున్నారు. మొత్తం స్క్రీనింగ్‌ను 6 నెలల్లో పూర్తి చేయాలని మంత్రి సూచించారు. ప్రజాపాలన రెండో దశను ఏప్రిల్ 1 నుంచి 15వ తేదీ వరకు నిర్వహిస్తారు. ఈ 15 రోజుల్లో అసంక్రమిత వ్యాధులైన బీపీ, షుగర్, కేన్సర్ వంటి వాటిని గుర్తించేందుకు సబ్ సెంటర్ల పరిధిలో విస్తృతమైన స్క్రీనింగ్ క్యాంపులు ఏర్పాటు చేస్తారు. జిల్లా డే కేర్ కేన్సర్ సెంటర్లలో కీమోథెరపీ సేవలను మ్యాపింగ్ చేయడంతో పాటు, డయాలసిస్ రోగులకు వైరల్ ఇన్ఫెక్షన్ పరీక్షలు తప్పనిసరి చేయాలని మంత్రి ఆదేశించారు. ఇక ఏప్రిల్ 16 నుంచి మే 15 వరకు సాగే మూడో దశలో అంటువ్యాధుల నియంత్రణ, ప్రజారోగ్య సన్నద్ధతపై యంత్రాంగం దృష్టి సారించనుంది. టీబీ ముక్త్ భారత్ లక్ష్యంగా టీబీ కేసులను గుర్తించడంతో పాటు.. ఎండలు ముదురుతున్న నేపథ్యంలో వడదెబ్బ, డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించి, అత్యవసర మందులను అందుబాటులో ఉంచాలని మంత్రి ఆదేశించారు. ్గ÷ళి 16 నుంచి జూన్ 12 వరకు నాలుగో దశలో పట్టణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను విస్తరించనున్నారు. ముఖ్యంగా జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మేడ్చల్ పరిధిలోని 145 అర్బన్ పీహెచ్‌సీలను పాలిక్లినిక్స్‌గా అప్‌గ్రేడ్ చేసి, స్పెషాలిటీ వైద్య సేవలను అందించాలని మంత్రి సూచించారు. బస్తీల్లో మొబైల్ వెహికిల్స్ ద్వారా వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు వైద్యం చేరువ చేయనున్నారు. ఫుడ్ సేఫ్టీ మేళాలు నిర్వహించి ప్రజల్లో కల్తీ ఆహారంపై చైతన్యం తీసుకురావాలని మంత్రి సూచించారు.



# సాగునీరు రాక రైతు భరోసా లేక నిరసనతో వినతిపత్రం అందించిన నాయకులు



**ముస్తాబాద్ / మార్చ్ 4 ప్రజా దివాస్** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం ముందర భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు సౌల్ల క్రాంతికుమార్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేస్తూ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు సీజన్ల నుండి రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా వేయనందుకు ప్రభుత్వ మొండి వైఖరి మార్చుకొని వెంటనే రెండు పంటలకు ఇవ్వాల్సిన రైతు భరోసా మొత్తాన్ని చెల్లించాలని ముస్తాబాద్ మండలానికి మల్లన్న సాగర్ 12 ప్యాకేజ్ కెనాల్ ద్వారా నీటిని అందిస్తూ పెండింగ్ లో ఉన్న కెనాల్ మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని వచ్చే మండు టెండల్లో రైతులకు ఆ కెనాల్ ద్వారా సాగునీరు అందించాలని, ముస్తాబాద్ లింగంకుంట ద్వారా సాగు నీటిని అందించాలని కోరుతూ ముస్తాబాద్ తహసిల్దార్ రామచంద్రం కు వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్ర మానికి జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి , జిల్లా కౌన్సిల్ నెంబర్ మెరుగు అంజాగౌడ్, మండల ప్రధానకార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ ఆవునూర్ సర్పంచ్ నక్కదాసరి రవిందర్ ఉపసర్పంచ్ దగ్గు భవిత నవీన్,శక్తి కేంద్ర ఇంచార్జులు మెంగని మహేందర్,వరి వెంకటేష్, కటకం మహేష్ మండల ఉపాధ్యక్షులు చికోటి మహేష్, కాసోడి రమేష్ చిట్టినేని శ్రీనివాస్ రావు, బాధ నరేష్,చిగురు వెంకన్న రవి,సర్దాని, పొన్నాల సత్యం రెడ్డి,నందం,కన కయ్య,తి రుపతి,పేద్దూరి శ్రావణ్,నర్ర ప్రశాంత్,గుడికందుల మహేందర్ రెడ్డి ,గూడ బాల్ రెడ్డి,ఆకాష్,గూడ మహేందర్, వెంకటేష్,సోషల్ మీడియా కో కన్వీనర్ ధన్యోక ంమార్ బీజేపీ పలు హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.



# బడ్జెట్‌లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించాలి

## - పొలాస నరేందర్ డిమాండ్

**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ /మార్చి 04 ప్రజా దివాస్** బీసీల వాటా – కోటా కోసం ఐక్యంగా పోరాడుదాం: హోళీ శుభాకాంక్షలు తెలుపుతూ నరేందర్ పిలుపురాజ్యసభ స్థానాలు, మంత్రివర్గంలో బీసీలకే ప్రాధాన్యత ఇవ్వాలి: ఉత్తర తెలంగాణ బీసీ సాధికారిత సంఘం42 శాతం రిజర్వేషన్లే లక్ష్యం: 9వ షెడ్యూల్‌లో చేర్చే వరకు విశ్రమించం – పొలాస నరేందర్రంగుల పండుగ హోళీని పురస్కరించుకొని రాష్ట్ర ప్రజలకు మరియు బీసీ సోదరీసోదరులకు బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు, ఉత్తర తెలంగాణ జిల్లాల ఇంచార్జీ పొలాస నరేందర్ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే ఈ పండుగ, బీసీల జీవితాల్లో రాజకీయ మరియు ఆర్థిక వెలుగులను నింపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాబోయే రాష్ట్ర బడ్జెట్‌లో బీసీల జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేసి విద్యార్థులకు ఊరటనివ్వాలని డిమాండ్ చేశారు. కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న 42 శాతం రిజర్వేషన్ల బిల్లును సాధించే వరకు మరియు వాటిని రాజ్యాంగబద్ధంగా 9వ షెడ్యూల్‌లో చేర్చే వరకు తమ న్యాయపోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తూ.. త్వరలో భర్తీ చేయబోయే రెండు రాజ్యసభ స్థానాలను బీసీలకే కేటాయించాలని, అలాగే రాబోయే మంత్రివర్గ విస్తరణలో రెండు మంత్రి పదవులను బీసీలకు ఇచ్చి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. బీసీల వాటా మరియు కోటా కోసం ప్రతి ఒక్కరూ కులమతాలకు అతీతంగా ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.



# తెలంగాణలో రెండు రాజ్యసభ సీట్లలో మాదిగలకు ఒక సీటు ఇవ్వాలి

## - రాష్ట్రంలో సామాజిక న్యాయం జరగాలి



**సిరిసిల్ల/ మార్చి 4 ప్రజా దివాస్**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట్ వీర్నపల్లి ఉమ్మడి మండలాల ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి ముఖ్య కార్యకర్తల సమావేశం ఎల్లారెడ్డిపేటలో ఈరోజు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ వీర్నపల్లి మండల అధ్యక్షులు గద్దరాశి భగవంతశీ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు కానాపురం లక్ష్మణ్ మాదిగ మాట్లాడుతూ ఈనెల మొదటి వారంతో తెలంగాణ రాష్ట్రంలో ఖాళీ అవుతున్న రెండు రాజ్యసభ సీట్లలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మాదిగల ఒకటి సీటు ఇవ్వాలని డిమాండ్ చేశారు 2024 లో జరిగిన పార్లమెంట్ఎన్నికలలో మూడు ఎస్సి రిజర్వుడు లోకసభ స్థానాలు ఉంటే కాంగ్రెస్ పార్టీ ఒకటి కూడా మాదిగలకు కేటాయించలేదు మాకు లోకసభలో ప్రాతినిధ్యం లేకుండా పోయింది తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన కులం మాదిగలు అయితే ఆ మాదిగలకు ఒక్క సీటు కూడా ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ద్రోహం చేసింది ప్రస్తుతం రాజ్యసభలోనైనా మాదిగలకు సీటు కేటాయించి మాదిగలకు సంస్చిత న్యాయం చెయ్యాలని లేనిచో మాదిగల అగ్రహానికి కాంగ్రెస్ పార్టీ గురికాక తప్పదని హెచ్చరించడం జరిగింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సామాజిక న్యాయం కాపాడే అవకాశం వచ్చిందని మాదిగల తరపున గుర్తు చేస్తున్నాం ఇప్పటికే లోకసభ లో ఏడుగురు రెడ్లు ఉన్నా కూడా మళ్లీ రాజ్యసభకు కూడా పోటీ పడుతున్నారు ఇది ఎక్కడ అన్యాయమని రాష్ట్రంలో అన్ని కులాలను గౌరవించి సీట్లు ఇచ్చే అధికారం కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి ఉందని గత కొన్ని సంవత్సరాల నుండి అనగా బడిన వెనుకబడిన సామాజిక వర్గం మాదిగలు అని నాటి జ్ఞానవంతమైన సమాజంలో మాదిగలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలోవద్లూరి రాజాం మాదిగ ఎం ఎస్ పి వీర్నపల్లి మండల అధ్యక్షులు తాటి పెల్లి నరసయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ ఎల్లారెడ్డిపేట మండల ఉపాధ్యక్షులుబి రాజేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ వీర్నపల్లి ఉపాధ్యక్షులు సీనియర్ దేవదాసు మాదిగ నాయకులు మల్లారం రాజయ్య మాదిగముక్క మధు మాదిగజాలపెల్లి దేవయ్య మాదిగకత్తెరపాక అశోక్ మాదిగశంకర్ మాదిగ శ్రీనివాస్ మాదిగ తదితరులు పాల్గొన్నారు


# ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక" ను విజయవంతం చేయాలి

### ఐదు దశల్లో కార్యక్రమాల నిర్వహణ

### కలెక్టర్ గరిమ అగ్రవాల్

### వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్ష

**రాజన్న సిరిసిల్ల, మార్చి -04 ప్రజా దివాస్** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 99 రోజుల పాటు చేపట్టనున్న "ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. "ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక" పై జిల్లాలో నిర్వహించాల్సిన వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత జిల్లా స్థాయి అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పారదర్శకంగా అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజలకు ప్రయోజనం చేకూరే విధంగా పథకాలు అమలు చేయాలని సూచించారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, నిర్ణీత కాలపరిమితిలో లక్ష్యాలను సాధించాల్సిన బాధ్యత ఉందని వెల్లడించారు.ప్రతి జిల్లా అధికారి తమకు ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాలకు అనుగుణంగా పథకాలు అమలు చేయాలని ఆదేశించారు. ఈ నెల 6 వ తేదీ నుంచి జిల్లాలోని అన్ని గ్రామాలు, మున్సిపాలిటీల్లో కార్యక్రమాలు అమలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామసభలు, ప్రత్యేక శిబిరాలు, అవగాహన



కార్యక్రమాల నిర్వహణ, తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం కావాలంటే అధికారులు బాధ్యతాయుతంగా, పారదర్శకంగా, సమయపాలనతో పనిచేయాలని, ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పెరిగేలా సేవలు అందించాలని ఆమె సూచించారు.ఐదు దశల్లో కార్యక్రమాలుఏప్రిల్ 2 (మొదటి దశ)గ్రామ స్థాయిలో గ్రామ సభల నిర్వహణఏప్రిల్ 16 (రెండో దశ)మండల స్థాయిలో కార్యక్రమాలుమే 2 (మూడో దశ)నియోజకవర్గ స్థాయిలో కార్యక్రమాలుమే 22 (నాలుగో దశ)జిల్లా స్థాయిలో విస్తృత కార్యక్రమాలుజూన్ 2 వ తేదీ (ఐదో దశ)రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు నిర్వహించనున్నారు.సమావేశంలో డీఆర్డీఓ గీత, డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, డీడబ్ల్యూఓ లక్ష్మీరాజం, డీపీవో షరీఫుద్దిన్, జిల్లా వైద్యాధికారి రజిత, హౌసింగ్ పీడీ సాజిద్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళ సంఘ భవనానికి భూమి పూజ చేసిన గ్రామ సర్పంచ్ భాగ్యమ్మ



**ముస్తాబాద్ / మార్చ్ 4 ప్రజా దివాస్** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం తుర్కపల్లి గ్రామంలో ఈ జి ఎస్ నిధులు 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే మహిళా బిల్డింగ్ భావన నిర్మాణానికి గ్రామ సర్పంచ్ రొడ్డ భాగ్యమ్మ భాను ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పాలకవర్గానికి అభివృద్ధిలో ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రొడ్డ భాగ్యమ్మ భాను, ఉప సర్పంచ్ గూడెపు వెంకటేష్, సి సి శ్రీనివాస్, సి ఏ నగునూరి జమున,కార్యదర్శి పరశు రాములు, వార్డు సభ్యులు సాయి కుమార్, మచ్చ శిరీష్ సుమన్, కర్రోళ రోజా నవీన్, బోడేల్లి పద్మ మైసయ్య, నగునూరి సత్యచంద్రం, ఫీల్డ్ అసిస్టెంట్ కాశోల దుర్గప్రసాద్, గ్రామశాక జోగిల్లి నాగరాజు , అంబేద్కర్ సంఘం అధ్యక్షులు అంకాని అశోక్, హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ చింతకింది అంజయ్య,అంకని భాను, మురళి,మచ్చ లింగం, రంజిత్, ప్రవీణ్, ఎల్లయ్య మహిళా సంఘం నాయకులు అనూష, లావణ్య, సాంతవ్వ, వజ్రవ్వ, పద్మ, మంజుల, దేవవ్వ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే సహకారంతో నూతన బస్సు సేవలను ప్రారంభించిన సర్పంచ్




**సిరిసిల్ల/ మార్చ్ 4 ప్రజా దివాస్** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం నుండి వేల్జిపూర్ మీదుగా ఇల్లంతకుంటకు నూతన బస్సు సేవలను మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ సహకారంతో నేడు బస్సు సేవలను గ్రామ ప్రజలందరితో కలిసి ప్రారంభించిన సర్పంచ్ నాయిని నవీన్ కుమార్ గ్రామసర్పంచ్ మాట్లాడుతూ బస్సు సేవలను గ్రామ ప్రజలు వినియోగించి ఆక్యుపెన్సిని పెంచాలని కోరారు గ్రామ ప్రజలు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారుఈ కార్యక్రమంలో సర్పంచ్ నాయిని నవీన్ కుమార్ తో పాటు మాజీ సర్పంచ్ గుండ వెంకటేశం, గ్రామ శాఖ అధ్యక్షులు గొల్లకోమటి శంకర్ యాదవ్ సీనియర్ నాయకులు మూల బాల్ రెడ్డి బొల్లారం పరశురాములు వార్డ్ మెంబర్లు బోజ్జ శ్రీనివాస్, దేశెట్టి కవిత సంగేపు ముత్తవ్వ, వేములవాడ భారతి, బొల్లారం ప్రసన్నకుమార్ మరియు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# నిజామాబాద్ గ్రామంలో ఉపాధి హామీ కూలీలపై తేనెటీగల దాడి



**రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట/ మార్చి 04 ప్రజా దివాస్** కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలోని సర్వాయి చెరువు ప్రాంతంలో ఉపాధి హామీ కూలీలపై తేనెటీగలు దాడి చేశాయి. కాలువ పనులు చేస్తున్న సమయంలో ఒక్కసారిగా తేనెటీగలు విరుచుకుపడటంతో సుమారు పదిమంది కూలీలు మరియు మేటు తీవ్రంగా గాయపడ్డారని సమాచారం. ఈ దాడిలో పులి పాలవ్వ, తాళ్లపల్లి దేవవ్వ, రాజయ్య, కావంపల్లి నర్సవ్వ, సింగం రాజమణి, జక్కుల భూమయ్య, అంగురి రాములు మరియు మేటు ముష్ణం పర్శరాములు గాయపడినట్లు సమాచారం. ఘటన విషయం తెలుసుకున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, స్థానిక సర్పంచ్ సింగం శ్రీహరి మరియు ఏపీఓ శ్రీనివాస్ వెంటనే స్పందించారు. సంబంధిత అధికారులు బాధితులను అంబులెన్సులో సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం బాధితులంతా వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ వేడుకలు

**వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు**



**రాజన్న సిరిసిల్లవేములవాడ/మార్చి 04 ప్రజా దివాస్** వేముల వాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో రంగుల హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు పాల్గొని నాయకులతో కలిసి ఆనందంగా రంగులు చల్లుకున్నారు. సంప్రదాయ పద్ధతులతో, స్నేహ భావం మరియు ఐక్యతను ప్రతిబింబించేలా హోలీ పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ, హోలీ పండుగ మన సంస్కృతిలో ఐక్యత, ప్రేమ, సోదరభావానికి ప్రతీక అని తెలిపారు. సమాజంలో వర్గ, మత భేదాలు లేకుండా అందరూ కలిసిమెలిసి జీవించాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరాల శేఖర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు...

## వేములవాడలోని ప్రైవేట్ లాడ్జీలో గుర్తు తెలియని వ్యక్తి అనుమానాస్పద మృతి

**రాజన్న సిరిసిల్ల వేములవాడ/మార్చి 04 ప్రజా దివాస్** వేములవాడ పట్టణంలో ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభించడం స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించింది. జాతర గ్రౌండ్ ప్రాంతంలోని ఒక ప్రైవేట్ లాడ్జీలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఒక యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెంది ఉండటాన్ని గమనించిన లాడ్జీ సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. అయితే ఇది హత్యనా లేక ఆత్మహత్యనా అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు. మృతుడు ఎవరు, ఎక్కడి నుండి వచ్చారు అనే వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడిస్తామని అధికారులు తెలిపారు.

## సనుగులలో కుటుంబంపై
# కుల బహిష్కరణ

### సంఘం అధ్యక్షుడిపై కేసు నమోదు చేసిన :ఎస్సై జె. రమేష్




**రాజన్న సిరిసిల్ల జిల్లా/ చందుర్తి మండలం./ మార్చి 04 ప్రజా దివాస్** కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ కుటుంబాన్ని కుల బహిష్కరణ చేయడమే కాకుండా, వారిని కలిసినందుకు మరో వ్యక్తికి జరిమానా విధించిన ఘటనపై చందుర్తి మండలం సనుగుల గ్రామంలో చర్చనీయాంశమైంది. ఈ ఘటనకు సంబంధించి సంఘం అధ్యక్షుడు పోతుగంటి శ్రీనివాస్‌పై కేసు నమోదు చేసినట్లు చందుర్తి ఎస్సై జె. రమేష్ తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. సనుగుల గ్రామానికి చెందిన మారు శశిపాల్ రెడ్డి తండ్రి సుధాకర్ రెడ్డి కి 2020లో రామారావుపల్లికి చెందిన అలేఖ్యతో వివాహం జరిగింది. వీరిద్దరి మధ్య తలెత్తిన మనస్పర్థల కారణంగా గతంలో పలుమార్లు పంచాయతీ నిర్వహించారు. ఈ పంచాయతీకి సంబంధించి సంఘం అధ్యక్షుడు పోతుగంటి శ్రీనివాస్ రెండు లక్షల రూపాయల దడవత్తు (డిపాజిట్) తీసుకున్నారు.అయితే పంచాయతీలో సమస్య పరిష్కారం కాకపోవడంతో భార్య తరపు వారు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ క్రమంలో తాను చెల్లించిన రెండు లక్షల రూపాయలను తిరిగి ఇవ్వాలని శశిపాల్ రెడ్డి అధ్యక్షుడిని కోరారు. దీనికి నిరాకరించిన శ్రీనివాస్ డబ్బులు ఇవ్వను ఏం చేసుకుంటావో చేసుకో అని బెదిరిస్తూ శశిపాల్ రెడ్డి కుటుంబాన్ని సంఘం నుండి బహిష్కరించినట్లు బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నారు. బహిష్కరణ వేధింపులు అంతటితో ఆగలేదు. ఫిబ్రవరి 27న గ్రామంలో జరిగిన ఒక ఎంగేజ్‌మెంట్ ఫంక్షన్‌కు బహిష్కరణకు గురైన శశిపాల్ రెడ్డిని సదరు గృహస్థుడు ఆహ్వానించారు. దీనిని తప్పుబట్టిన సంఘం అధ్యక్షుడు, శశిపాల్ రెడ్డిని ఆహ్వానించినందుకు గాను ఆ వ్యక్తికి 5,000 రూపాయల జరిమానా విధించినట్లు తెలిసింది. బాధితుడి ఫిర్యాదు మేరకు సంఘం అధ్యక్షుడు పోతుగంటి శ్రీనివాస్‌పై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై రమేష్ వివరించారు. చట్ట వ్యతిరేకమైన బహిష్కరణలు, వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## టిఆర్ఎస్ పార్టీ నాయకులను సన్మానించిన గ్రామ సర్పంచ్




**ముస్తాబాద్/ మార్చ్ 4 ప్రజా దివాస్** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్యను మండల అధ్యక్షులు బొంపల్లి సురేందర్రావును పట్టణ అధ్యక్షులు ఏద్దండి నరసింహారెడ్డిని ముస్తాబాద్ గ్రామ సర్పంచ్ మట్టా వెంకటేశ్వర్ రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు శీలం స్వామి గూడూరు భరత్ వార్డు సభ్యులు వెంకటేష్ గణేష్ ఆగంరెడ్డి పాల్గొన్నారు

## ఈ ఆర్ సీ చైర్మెన్ కు స్వాగతం పలికిన కలెక్టర్, ఎస్పీ



**రాజన్న సిరిసిల్ల, మార్చి -04 ప్రజా దివాస్** జిల్లా సవీ ం కృత కారా ్యల యా ల సము దాయంలో తెలంగాణ ఈ ఆర్ సీ బుధవారం నిర్వ హించిన బహిరంగ విచారణకు హాజరైన తెలంగాణ ఈ ఆర్ సీ చైర్మెన్ డాక్టర్ జస్టిస్ డీ నాగార్జున, కే రఘు, ఈ ఆర్ సీ టెక్నికల్ విభాగం సభ్యుడు, సీ హెచ్ శ్రీనివాస్ రావు, ఈ ఆర్ సీ ఫైనాన్స్ విభాగం సభ్యులకు కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందజేసారు. కార్యక్రమంలో సెస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**- బోయినపల్లి ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రం ఆకస్మిక తనిఖీ**

**- తహసీల్ కార్యాలయంలో తనిఖీ**

**బోయినపల్లి, మార్చి - 04 ప్రజా దివాస్**

వైద్యులు, సిబ్బంది రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. బోయినపల్లి ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రంలో కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ల్యాబ్, ఇన్ పేషెంట్ వార్డ్, వ్యాక్సిన్లు, ఓపీ రిజిస్టర్ పరిశీలించి.. సూచనలు చేశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ తనిఖీ చేశారు. రోజు ఎంత మంది పేషెంట్లు వస్తున్నారో అని అడిగి తెలుసుకున్నారు. గర్భిణుల రిజిస్ట్రేషన్, టీకాలు, మందుల పంపిణీపై ఆరాతీశారు. పలువురు పేషెంట్లతో మాట్లాడి .. వారి ఆనారోగ్య సమస్యను తెలుసుకున్నారు. పీ హెచ్ సీ పరిధిలో కొత్తగా, ఇప్పటికే మొదలు పెట్టిన హెల్త్ సబ్ సెంటర్ల నిర్మాణాల పురోగతిపై వైద్యాధికారిని ఆరా తీశారు. వాటి పై అధికారులతో మాట్లాడి పనులు త్వరితగతిన పూర్తి చేసేలా చూడాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రంలో వైద్యులు, సిబ్బంది నిత్యం సమయానుసారంగా అందుబాటులో ఉండాలని సూచించారు. ఎండాకాలం నేపథ్యంలో ప్రజలకు జాగ్రత్తలు తెలియజేయాలని పేర్కొన్నారు.



**తహసీల్ కార్యాలయంలో పరిశీలన** మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా అధికారులు, సిబ్బంది హాజరు రిజిస్టర్, భూ భారతి రిజిస్ట్రేషన్ గది, కార్యాలయ ంలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు.కార్యాలయానికి వచ్చే వారికి సేవలు అందించాలని సూచించారు. స్లాట్ బుక్ చేసుకున్న వారికి అంద ుబాటులో ఉండాలని ఎప్పటికప్పుడు రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలని స్పష్టం చేసారు. ఇక్కడ తహసీల్దార్ నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో కలిసి.. భోజనం చేసి

**- కేజీబీవీ విద్యార్థులతో భోజనం చేసిన కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**- బోయినపల్లి కేజీబీవీ ఆకస్మిక తనిఖీ**

**బోయినపల్లి, మార్చి -04 ప్రజా దివాస్** బోయినపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) ను కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కిచెన్, వంట గది, బియ్యం, పప్పులు, గుడ్లు ఇతర ఆహార పదార్థాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజన సమయం కావడంతో మెనూ పరిశీలించి.. కలెక్టర్ ప్లేట్ తీసుకొని భోజనం తీసుకుని విద్యార్థులతో కలిసి కింద కూర్చొని తిన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా? అని ఆరా తీశారు. ఈ రోజు తింటున్న ఆహారంలో విటమిన్లు, ప్రోటీన్లు, కార్బోహైడ్రేడ్స్ ఏమి ఉన్నాయో ప్రశ్నించారు? రోజూ ఎంత పరిమాణంలో తీసుకోవాలి.. విద్యార్థులు వార్షిక పరీక్షలకు ఎలా సిద్ధం అవుతున్నారని ప్రశ్నించారు? ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. అనంతరం విద్యాలయం పై అంతస్తులో నిర్మిస్తున్న గదులు, టాయిలెట్లు ఇతర పనులపై ఉపాధ్యాయుల నుంచి కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు.పదో తరగతి, ఇతర తరగతుల విద్యార్థులు ప్రతి సబ్జెక్ట్ కు సంబంధించి అన్ని పాఠాలు




చదవాలి.. రాయాలి అని సూచించారు. సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, లక్ష్యం నిర్దేశించుకొని ముందుకు వెళ్లాలని పిలుపు ఇచ్చారు. ఉద్యోగం లేదా వృత్తిలో స్థిరపడిన తర్వాత మిగతా విషయాలు ఆలోచించాలని దిశానిర్దేశం చేశారు.

## ఇరాన్ మిస్సైల్ దాడిలో పోతిరెడ్డిపల్లి వాసికి గాయాలు

**రాజన్న సిరిసిల్ల జిల్లా మార్చి 4 ప్రజా దివాస్**

అబుదాబి ఎయిర్ పోర్టుపై జరిగిన మిస్సైల్ దాడిలో సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం పోతిరెడ్డిపల్లికి చెందిన రాజేశ్వరరావుకి తీవ్ర గాయాలయ్యాయి. కొంతకాలంగా ఆయన దుబాయ్ ఎయిర్పోర్టులో క్లీనింగ్ విభాగంలో పని చేస్తున్నాడు. ఇటీవల యూఏఈ ఎయిర్పోర్ట్పు ఇరాన్ మిస్సైల్ దాడి చేయగా అద్దాలు పగిలిపోయాయి. దీంతో గాజు పెంకులు రాజేశ్వర్ రావు చాతి, కుడి చేతికి గుచ్చుకోవడంతో తీవ్ర గాయాలైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.



## కాళేశ్వరం 11/6 ప్యాకేజీ పనులు ఆగిపోవడంతో రీలే నిరాహార దీక్ష చేస్తున్న 12 గ్రామాల ప్రజలకు మద్దతు తెలిపి పరామర్శించిన ప్రజా రాజ్యాధికారం పార్టీ అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న



**రాజన్న సిరిసిల్ల జిల్లా మార్చి 4 ప్రజా దివాస్** ఇల్లంతకుంట మండలం పెద్ద లింగాపూర్ గ్రామంలో ఒక కిలోమీటర్ మేర కాలువ నిర్మాణ పనులు ఆగిపోవడంతో గత వారం రోజులు నుండి రిలే నిరాహార దీక్ష చేస్తున్న రైతులకు మద్దతు తెలుపుతూ వారి సమస్యను పరిష్కరిస్తామని తెలిపిన తీన్మార్ మల్లన్న. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ ఇల్లంతకుంట, తంగళ్ళపల్లి, మానకొండూర్ మండల పరిధిలో మొత్తం 12 గ్రామాలకు రావలసిన కాళేశ్వరం 11/6 ప్యాకేజీ నీటికి సంబంధించి కాలువ నిర్మాణం కోసం రైతులు తమ భూములను ఇచ్చినా కూడా ప్రభుత్వం నిర్లక్ష్యం చేసి కేవలం మూడు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించే కాలువను ఆపారని దీన్ని వెంటనే నిర్మాణం చేపట్టి రైతులకు అండగా ఉండాలని మరియు దీనికి సంబంధించి ఇప్పుడే నీటిపారుదల ప్రిన్సిపల్ సెక్రెటరీ మరియు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డితో మాట్లాడినట్టు తీర్మానం మల్లన్న తెలిపాడు. ప్రభుత్వం ఈ కాలువ నిర్మాణ పనులను చేపట్టి రైతుల నీటి కష్టాలు తీర్చాలని లేని పక్షంలో రైతులకు అండగా ఉండి వీరితోపాటు ధర్నాకు దిగి వారికి అండగా ఉంటానని తీన్మార్ మల్లన్న తెలిపాడు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత వారం రోజుల నుండి రైతులందరము ఎండలో నిరాహార దీక్ష చేపడుతున్న కూడా ఇక్కడ ఉన్న స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కనీసం ఇటువైపు ఒక్కసారి కూడా రాలేదని మా సమస్య పట్టించుకోవడంలేదని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్కడెక్కడో అందాల పోటీలకు డబ్బులు ఖర్చు పెడుతున్నాడని సమ్మక్క సారక్కకు కూడా ఎన్నో కోట్ల రూపాయలు అందజేశారని రైతు లేనిదే రాజ్యం లేదని మాట గుర్తులేదా ఒకసారి రేవంత్ రెడ్డి ఆలోచన చేయాలని, కేవలం ఒక కిలోమీటర్ నర కాలువ నిర్మాణం చేపడితే దాదాపు పదివేల ఎకరాలకు సాగునీరు అందుతుందని వెంటనే ఈ నిర్మాణ పనులు చేపట్టి మా రైతుల కష్టాలను తీర్చి ఆదుకోవాలని రైతులు కోరారు నిరాహార దీక్షలో జై జవాన్ జై కిసాన్ అంటూ వారు నినాదాలు చేశారు.

